




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 175 ఆదివారం 29-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## రా చీఫ్‌గా పరాగ్ జైన్

న్యూఢిల్లీ: రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ కొత్త చీఫ్‌గా పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు పదవీకాలంలో కొనసాగుతారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది. దీంతో జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు. పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' లో జైన్ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ మిలటరీ కదలికలు, ఉగ్ర స్థావరాలు వంటి కీలక ఇంటెలిజెన్స్ సమాచారం సేకరణలో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. పంజాబ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్‌కు వ్యూహాత్మక ఇంటెలిజెన్స్ వర్క్, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌లో విశేషానుభవం ఉంది. ప్రస్తుతం 'రా'లో ఆయన రెండవ మోస్ట్ సీనియర్‌గా ఉన్నారు. 'రా'లో 15 ఏళ్లుగా అంకిత సేవలందిస్తూ.. భారతదేశ కౌంటర్ టెర్రరిజం ఆర్కిటెక్చర్‌గా కీలక భూమిక పోషిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. దీనికి ముందు చండీగఢ్‌లో సీనియర్ సూపరింటెండెంట్‌గా కూడా పని చేశారు. గ్లోబల్ ఇంటెలిజెన్స్ అనుభవం కూడా జైన్‌కు విశేషంగా ఉంది. కెనడాలోని అట్టావాలో ర్యాడికల్ సిక్కు వేర్పాటువాద నెట్‌వర్క్‌ను ట్రాక్ చేయడం లోనూ కీలక పాత్ర పోషించారు. శ్రీలంకలోనూ దౌత్య ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.



# అభివృద్ధి దైవకార్యం

## రాక్షసుల్లా అడ్డుపడ్డా మా యజ్ఞం ఆగదు.. కేసులతో ఆపినా అది తాత్కాలికమే

- కంచ గచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- నాలెడ్జ్ పార్క్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ తరహాలో అక్కడ ఐదు లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తాం
- తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ సర్కారుది వివక్షే
- 8 మంది ఎంపీలను గెలిపిస్తే ఏమిచ్చారు?
- కిషన్‌జీ గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండి
- నాగార్జున హీరోలా 2 ఎకరాలిచ్చారు.. ఎన్ కన్వెన్షన్ తొలగించినా మంచి కార్యక్రమాన్ని గుర్తించారు
- నేను చదివే రోజుల్లో పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజీ
- ఆయన అడ్డుకోకుంటే హైటెక్ సిటీ తరలిపోయేది
- నగరానికి కృష్ణా జలాలు ఆయన పోరాట ఫలితమే పీజేఆర్ వంతెన ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్ జూన్ 28:**
నాలెడ్జ్ పార్కును అభివృద్ధి చేస్తే 5 లక్షల ఉద్యోగాలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను అభివృద్ధి చేస్తే పది లక్షల ఉద్యోగాలు వచ్చాయని, అదే తరహాలో కంచగచ్చిబౌలిని అభివృద్ధి చేయాలని తాను ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు కోర్టుల్లో పిటిషన్లు వేసి రాష్ట్ర యువత ఉద్యోగావకాశాలను అడ్డుకుంటున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. దేవతలు యజ్ఞాలు చేసినప్పుడు రాక్షసులు వచ్చి భగ్నం చేసే ప్రయత్నం చేశారని, అంతమాత్రాన యజ్ఞాలు ఆగలేదని, అలాగే ఎవరు అడ్డుపడ్డా అవాంతరాలను అధిగమించి హైదరాబాద్‌ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. గచ్చిబౌలి చౌరస్తాలో రూ.182 కోట్లతో నిర్మించిన ఆరు లేన్ల పీజేఆర్ వంతెనను శనివారం మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో రేవంత్ మాట్లాడారు. రాజకీయ అవకాశవాదంతో ప్రభుత్వ కార్యక్రమాలనడ్డుకునే వారిని క్షమించుకుంటు పోదామా? అని రాష్ట్ర ప్రజలను ప్రశ్నించారు. ప్రజలు తీర్పు ఇచ్చి తమకు ఐదేళ్లు పాలించే అవకాశం ఇచ్చారని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పనులు చేయకుండా కోర్టులో లిటిగేషన్ వేసి ప్రతిపక్షాలు నగరాభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నాలెడ్జ్ పార్క్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కి కొనసాగింపుగా గచ్చిబౌలి స్టేడి యం పక్కన 400 ఎకరాలు అభివృద్ధి చేస్తే మరో 5 లక్ష ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని ఆశించామని తెలిపారు. అమెరికా, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియాల్లో పర్యటించి దాదాపు రూ.2.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, సంస్థలను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తే పానకంలో పుడకలా అడ్డుకుంటున్నారని చెప్పారు. తాత్కాలికమైన ఈ అవాంతరాలతో ప్రభు త్వం వెనక్కి తగ్గదని, చట్టసభల్లో, న్యాయస్థానాల్లో కొ ట్లాడి అక్కడే పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలు ప్రారంభించి, లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు.

మిగతా 4లో...

## నేడు రాష్ట్రానికి అమిత్ షా రాక

**నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం**

**అనంతరం బహిరంగ సభ బోర్డుతో నెరవేరిన రైతుల కల**



**నిజామాబాద్, జూన్ 28**
కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారం నిజామాబాద్ జిల్లాకు రానున్నారు. అమిత్ షా గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా 1.45 గంటలకు నిజామాబాద్ కలెక్టరేట్‌కు వస్తారు. ఆ తర్వాత నగరంలోని ఆర్యనగర్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం వినాయక్‌నగర్‌లో కొద్దిసేపు పార్టీ నేతలతో మాట్లాడతారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3.05 గంటలకు బయలుదేరి

మిగతా 4లో...

## నేను దేనికీ భయపడ కొండా మురళి

హైదరాబాద్, జూన్ 28: కాంగ్రెస్ పార్టీ అంటే తనకు గౌరవం ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్రమ శిక్షణా కమిటీతో కొండా మురళీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 15 పేజీలతో కూడిన నివేదికను కమిటీకి ఇచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం మాజీ ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్‌తో కాంగ్రెస్‌పై తనకు అభిమానం పెరిగిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే తపన తనలో ఉందన్నారు.

## ఇద్దరు పిల్లలతో కోర్టు భవనంపై నుంచి దూకి..

**గొడవల కారణంగా దంపతుల దుశ్చర్య**

**భార్య మృతి.. ముగ్గురికి గాయాలు**

**6నెలల నుంచి భార్యాభర్తల మధ్య తగాదాలు**

**మెదక్ అర్బన్, జూన్ 28 :**
మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు భవనం వద్ద విషాద ఘటన జరిగింది. పేషీకి హాజరైన భార్యాభర్తలు క్షణికావేశంలో తమ ఇద్దరు పిల్లలతో కలిసి కోర్టు భవనంపై నుంచి కిందకు దూకారు. ఈ ఘటనలో భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్త, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన నవీన్‌గౌడ్, రమ్య (28) భార్యాభర్తలు. వీరికి యశ్విక(5), రుత్విక(2) కూతుళ్లు. ఆరు నెలల కిత్రం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. పిల్లలు నల్లగా ఉన్నారంటూ భార్యతో నవీన్ గొడవపడేవాడని తెలిసింది. భర్త వేధింపులు తాళలేక రమ్య తన పుట్టిల్లు అయిన రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌కు వెళ్లింది.

మిగతా 4లో...



## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు..

# రంగం సిద్ధం

### నేడు నోటిఫికేషన్.. జూలై 1వ తేదీన ప్రకటన

**రేసులో ఈటల, ధర్మపురి అర్వింద్, బండి సంజయ్**

**సమీకరణాలు మారితే రాంచందర్‌రావుకు చాన్స్**

**తుది పేరు ఖరారుపై జాతీయ నాయకత్వం కసరత్తు**

**ఒకే నామినేషన్ దాఖలయ్యే అవకాశం**

**హైదరాబాద్, న్యూఢిల్లీ, జూన్ 28:**
బీజేపీ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడి ఎన్నికకు రంగం సిద్ధమైంది. కొన్ని గంటల్లోనే కొత్త సారథి ఎవరో తేలిపోనుంది. పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం నోటిఫికేషన్ జారీ కానుంది. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జూలై 1న అధ్యక్షుడి పేరును అధికారికంగా ప్రకటిస్తారు. రాష్ట్ర రాజకీయాలు బీసీల ఓటు బ్యాంకు కేంద్రంగా మారిన క్రమంలో.. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ సామాజికవర్గం వైపే బీజేపీ జాతీయ నాయకత్వం మొగ్గుచూపుతోందన్న ప్రచారం జరుగుతోంది. అందులోనూ ఎంపీకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. పార్టీ బీసీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్లపై చర్చ జరుగుతోంది. ఈటల, అర్వింద్ ఇద్దరూ ఇప్పటికే గట్టి ప్రయత్నాలు చేశారు. బండి సంజయ్ పేరు కూడా వినిపిస్తున్నా.. తాను రేసులో లేనని గతంలో ఆయన పేర్కొన్న అంశం చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఎంపీకి కాకుండా మరో సీనియర్ నేతకు పట్టం కట్టాలనుకుంటే.. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావుకు అవకాశం దక్కవచ్చన్న చర్చ జరుగుతోంది. రాంచందర్‌రావుకు పార్టీ పాత తరం నాయకుల మద్దతు

మిగతా 4లో...

## మంత్రి అడ్లూరికి తప్పిన పెను ప్రమాదం

**మంత్రి కారును ఢీకొన్న మరో వాహనం**



**మెట్‌పల్లి రూరల్, జూన్ 28 :**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు శనివారం జగిత్యాల జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి ప్రయాణిస్తున్న కారును మెట్‌పల్లి మండలం మారుతీనగర్ గ్రామ శివారులో స్క్రాప్ కారును తరలిస్తున్న టోయింగ్ వాహనం ఢీకొట్టడంతో కారు టైర్ ఊడిపోయింది. వెంటనే మంత్రి అడ్లూరి కారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి వాహనాన్ని అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. మంత్రి మెట్‌పల్లిలో తన పర్యటనను ముగించుకొని ధర్మపురికి ల్యాండ్ క్రూజర్ వాహనంలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కమ్మరిపల్లికి చెందిన వ్యక్తి కోరుట్లలో కొనుగోలు చేసిన స్క్రాప్ వాహనాన్ని టోయింగ్ వాహనం సహాయంతో మెట్‌పల్లికి తరలిస్తుండగా మారుతీనగర్ గ్రామ శివారులో మంత్రి కారును ఎదురుగా ఢీకొట్టింది. దీంతో మంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు టైరు ఊడిపోయింది. మంత్రి వేరే కారులో ధర్మపురికి బయలుదేరి వెళ్లిపోయారు. సంవత్సరం క్రితం విప్ హోదాలో ఉన్నప్పుడు జరిగిన కారు ప్రమాదంలోనూ స్వల్ప గాయాలతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బయటపడ్డారు.

## పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?

**పసుపు పంటకు**

**15వేల మద్దతు ధర ఇవ్వాలి: కవిత**



**హైదరాబాద్, జూన్ 28:**
నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఇప్పటికే రెండుసార్లు ప్రారంభించారని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని, ఇలా ఇంకెన్నిసార్లు ప్రారంభిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే దానికి చట్టబద్ధత కల్పించాల శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు ఇదివరకే ప్రారంభోత్సవాలు చేసిన సంగతి ఎంపీ అర్వింద్ కేంద్ర హోం మంత్రికి చెప్పలేదేమోనని ఎద్దేవా చేశారు. అమిత్ షా పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, యాకుత్‌పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. కాగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనకు కవిత నివాళులు అర్పించారు. కాగా, తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్ కుమార్ తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ భేటీ అయ్యారు.

## రేవంత్‌ది జాబ్‌లెస్ క్యాలెండర్

**12 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదు: హరీశ్‌రావు**

**హైదరాబాద్, జూన్ 28:** అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కారు.. 20 నెలల్లో 12 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఊరించారని.. అది జాబ్ క్యాలెండర్ కాదని.. జాబ్‌లెస్ క్యాలెండర్, దగా క్యాలెండర్ అని మండిపడ్డారు.

మిగతా 4లో...

# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

## జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



తొలిసమయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు. జూన్ 28.

స్థానిక ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాల నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు మరియు అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి మరియు అక్రమ రవాణా విద్యార్థి, విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని తెలిపినారు. అందుకే మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని అందులో ఏమి వస్తువులు ఉన్నాయి అని తెలుసుకొని ఇవ్వడం వల్ల బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లెందు బార్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్.ఎం ఓ ఉమా శంకర్, బోధన, బోధనేతర , కోర్టు,పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**

**అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం జూన్ 28**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అశ్వాపురం పోలీస్ స్టేషన్ను సందర్శించారు.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు .పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

- **నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి**
- **ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు**
- **సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం**



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ జూన్ 28**

సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ాా% సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు.అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతనసాంకేతికతనువినియోగించుకోవాలన్నారు .రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు.పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ శ్రీమతి ఆనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు మంత్రి కొండా సురేఖ నివాళి

**తొలి సమయం వరంగల్ జూన్ 28**

అనంతరంమీడియాతో మాట్లాడుతూ, బహుభాషావేత్త, ఆర్థిక మేధావి, గల్లి నుంచి ఢిల్లీ పీఠానికి ఎదిగిని రాజకీయ ఎవరెస్టు శిఖరం, తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని మనమంతా స్మరించుకోవాల్సిన అవసరం ఉంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన భూసంస్కరణలు చేసిన గొప్ప సామ్యవాది.పీవీ నరసింహారావు ఆలోచనా ఫలితమైన నవోదయ పాఠశాలల ఈ రోజు దేశ విద్యా రంగంలో ఎంతగానో కీలక పాత్ర పోషిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. రాజీవ్? గాంధీ ఆశయాలతో ముందుకు కదిలిన పీవీ తన హయాంలో తీసుకున్న గొప్ప నిర్ణయాలు గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ విధానాలు ఎంతగానో ప్రభావం చూపాయి.ఈ రోజు దేశంలో ప్రైవేటు పారిశ్రామిక రంగం పెరిగిపోవ డానికి వారి ఇరువురే కారణమని స్పష్టంగా చెప్ప వచ్చు.పీవీ నర్సింహారావు ఆశయాల మేరకు ప్రజాసంక్షేమాన్ని కోరి విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రస్థానం కల్పిస్తున్నది.



# యువతే దేశ భవిష్యత్తు

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి**

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి**

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 28,**



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివశరణ్ రెడ్డిని హైదరా దంతాలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంపెట సురేష్ గౌడ్ హైదరాబాదులో .మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యువ నాయకులతో ముక్తంగా సంభాషించిన శ్రీ శివశరణ్ రెడ్డి మాట్లాడుతూ “యువతే దేశ భవిష్యత్తు. సమాజాన్ని మార్చే శక్తి యువతలోనే ఉంది. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం అత్యంత అవసరం. స్థానిక సంస్థల ఎన్నికలపై యువత గమనాన్ని కేంద్రీకరించాలి. ప్రజలకు దగ్గరగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి యువజన కాంగ్రెస్ అనేక వేదికలను కల్పిస్తోంది,” అని చెప్పారు.పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, ప్రజాసేవ పట్ల అంకితభావం ఉన్న యువతకు కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు, సామాజిక న్యాయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని శివశరణ్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో

# ఎంపీటీసీ క్లస్టర్, సమావేశం

**పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం పాలకుర్తి జూన్ 28**



పాలకుర్తి మండల కేంద్రంలో కొడకండ్ల మండలం మరియు పాలకుర్తి మండలాల ఎంపీటీసీ క్లస్టర్ కమిటీ మరియు గ్రామ కోఆర్డినేటర్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ. పార్టీ బలపడాలంటే గ్రామ స్థాయిలో పని చేసే కార్యకర్తల నిబద్ధత అత్యంత కీలకం. ఎంపీటీసీలు, గ్రామ కోఆర్డినేటర్లు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించే విధంగా కృషి చేయాలి” అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు..ఈ సమావేశంలో మండలాల వారీగా కమిటీల పనితీరు, గ్రామస్థాయిలో పార్టీ కార్యాచరణ, సోషల్ మీడియా లో పార్టీ అభిప్రాయాలను విస్తృతంగా ప్రచారం చేయడం, మహిళలు, యువతను పార్టీలో చేర్చడంపై ప్రత్యేకంగా చర్చించారు..కార్యకర్తలు ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పార్టీ వేదికగా తీసుకెళ్లే విధంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఝాన్సి రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ పునఃసంఘటన, పటిష్ఠత దిశగా ఈ సమావేశం ఓ కీలక దశగా నిలిచింది..సమావేశంలో కొడకండ్ల మరియు పాలకుర్తి మండలాల ఎంపీటీసీలు, గ్రామ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన, మహిళా నేతలు, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**బిఆర్ఎస్ తొర్రూర్ మండల పార్టీ ఇన్చార్జ శ్రీరామ్ సుధీర్,**



**తొలి సమయం తొర్రూరు జూన్ 28**

తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మరియు మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.వారు మాట్లాడుతూమాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి కనిపిస్తుందితప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమీలేదు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు..ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని రైతు రుణమాఫీ 60% రైతులకు కూడా జరగలేదని తెలిపారు. మహిళలకు తులం బంగారం మరియు 2500 రూపాయలు ఇస్తానని మోసం చేసారు. భూమి లేని పేదలకు 12000 ఇస్తామని ప్రజలను మభ్యపెట్టారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరింది.తప్ప పేద ప్రజలకు వచ్చింది శూన్యం అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ ,తొర్రూర్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ ,తొర్రూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు,కాలు నాయక్, దొనక కుమార్, చీకటాయపాలెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ మరియు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి

## సందర్భంగా కార్యక్రమం డిజిల్ కాలనీ 47వ డివిజన్ కాకతీయ ఆర్చి వద్ద నిర్వహించడం జరిగింది




**తొలి సమయం వరంగల్ జూన్ 28**

పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఈరోజు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు. %+ఔవీజ% 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమం డిజిల్ కాలనీ కాకతీయ ఆర్చి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ సయ్యద్ రజాలి పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాని మంత్రి పివి నరసింహారావు ఫైనాన్షియల్ అఫైర్స్ తో ఈరోజు భారతదేశ ముందుకు నడుస్తుంది అంటే ఆయన చేసిన పనులు దేశం కోసం ఆయన పడిన తపనను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్ ముదిరాజ్. తమ్మిడి మధు మైనార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ ( బబ్లు ) దువ్వ రాజులు 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ సాయి మల్లేష్.ధర్మేంద్ర ఎండి మదర్ నాగ మహేష్ 63వ డివిజన్ ప్రెసిడెంట్ పోగుల సంతోష్ భరత్ షబ్బీర్ పోగుల రాకేష్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవం సందర్భంగా హనుమకొండలోని

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి సమయం వరంగల్ జూన్ 28**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ప్రాంగణంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం. మన ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరం. రోజురోజుకీ పెరిగే కాలుష్యం, అసమయ వర్షాలు, విపరీతమైన ఎండలు మన జీవితాలకు ముప్పుగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వన మహోత్సవం వంటి కార్యక్రమాలు ప్రజల్లో మౌలికంగా అవగాహన పెంచే అవకాశంగా మారాలి," అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలు చేపట్టిందని తెలిపారు .వర్షాకాలం దృష్ట్యా నగరంలో విరివిగా మొక్కలు నాటలని పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల భవనాన్ని కలియతిరిగి పరిశీలించారు.తమ కళాశాలలకు, రోడ్డు,మరుగుదొడ్లు,సెమినార్ హాల్ పునరుద్ధణ పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు ఈ మేరకు పనులన్నింటికి అంచనాలు వేసి నివేదికలు పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు,స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు ఉన్నారు.




# పివి తెచ్చిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసాయి

## తొలి తెలుగు ప్రధానిగా పి వి నరసింహారావు కి ప్రత్యేక స్థానం

**తొలి సమయం వరంగల్ జూన్ 28**

పీవీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని.మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ రజనీతుజ్ఞుడు స్వర్గీయ పీవీ నరసింహ రావు 104 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నర్సింహారావు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రతినిధులతో కలిసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అనంతరం హనుమకొండ బస్ స్టాండ్ ఆవరణలో ఉన్న ఉన్న పీవీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పీవీ ఆలోచనలు, ఆయన ఆర్థిక-పార్టీ-భారత రాజకీయ రంగాల్లో ప్రవేశపెట్టిన సంస్కరణలు మన దేశాన్ని అభివృద్ధి మార్గంపైకి తీసుకెళ్లాయి.ఒక తెలుగువాడిగా దక్షిణ భారతదేశం నుంచి వచ్చిన తొలి ప్రధామంత్రి గానే తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు .ఇవి భారత ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ వేదికలో నిలిచేలా గ్లోబల్-ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు.మన ప్రాంత బిడ్డ అయినా పీవీ నాడు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న క్రమంలో వారి నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నా.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ కార్పొరేషన్



ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,బంక,సంపత్,తెలంగాణఉద్యమకారిని-హిమునిసాబేగం,లక్ష్మారెడ్డి,రాజు,అంకుష్ మరియు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం హనుమకొండ



జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం హనుమకొండ

**తొలి సమయం వరంగల్ జూన్ 28**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు సంబంధిత ప్రభుత్వ విభాగాలతో సమన్వయంతో పని చేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ .సంగీత సత్యనారాయణ సూచించారు. ఈరోజు ఉదయం హరిత కాకతీయ హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాల వారీగా నమోదవుతున్న మలేరియా డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల వివరాలను సమీక్షించారు. వరంగల్ డి ఎం హెచ్ ఓ, మరియు సంబంధిత అధికారులు ప్రతిరోజు ఎంజీఎం ఆస్పత్రిలో నమోదవుతున్న మలేరియా ,డెంగ్యూ పాజిటివ్ కేసుల వివరాలను ప్రతిరోజు ఆరు గంటల లోపు సంబంధిత జిల్లాల డిఎంహెచ్వో లకు అందించాలన్నారు . అలాగే జిల్లాలో గల అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో హెడ్మాస్టర్స్ తో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అందులో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా చేతుల శుభ్రత ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం, జ్వరాలు, డయేరియాలకు సంబంధించిన ప్రమాదకరమైన లక్షణముల గురించి అవగాహన కలిగించాలని , సామాజిక మాధ్యమాలలో ఈ కార్యక్రమాల గురించి ప్రచారం చేయాలన్నారు. మీడియా మరియు వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యాధులకు సంబంధించిన సమాచారాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. సమస్యాత్మకంగా గుర్తించిన ప్రదేశాలు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారుప్రతి మంగళవారం ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆశలకు ఏఎన్ఎం లకు తగిన సూచనలు చేయాలని అలాగే రెఫెరల్ చేసిన వారి గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు, ఫాలోఅప్ సేవలు అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలికల లింగ నిష్పత్తి చాలా తక్కువగా ఉందని డిఎంహెచ్వోలు బాధ్యతగా తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని,నిఘా పెంచాలని అలాగే లింగ వివక్షత పై అవగాహన కలిగించాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా ఎవరికైతే ఎక్స్ రే పరీక్షలు అవసరం ఉన్నాయో వారికి ఆర్.బి.ఎస్.కె వాహనం ద్వారా అందుబాటులో ఉన్న సెంటర్స్ కి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా హైరిస్క్ గ్రూపులకు చెందిన వారికి అలాగే టీబీ గుర్తించినటువంటి వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించాలన్నారు.ఏజెన్సీ ప్రాంత డిఎంహెచ్వోలు సికిల్ సెల్ అనేమియా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పుట్టబోయే సంతానానికి మళ్లీ రాకుండా ఉండేలా చూడాలని,మేనరిక వివాహాలకు దూరంగా ఉండేలా అవగాహన కలిగించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య వరంగల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు ములుగు డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, జనగామ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మల్లికార్జున్ ,మహబూబాబాద్ డిఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

# వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీగా) శుభం ప్రకాష్



**తొలి సమయం వరంగల్ జూన్ 28**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ డివిజన్ ఏ. ఎస్పీగా ఎన్. శుభం ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 ఐ. పి. ఎస్ బ్యాచ్ కు చెందిన శుభం 2024 సంవత్సరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆరు నెలల పాటు ట్రైనీ ఐ. పి. ఎస్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం వరంగల్ ఏసీపీ గా పనిచేస్తున్న నందిరాం నాయక్ డిజిపి కార్యాలయంకు బదిలీ అయ్యారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థుల వివరములు

**తొలి సమయం వరంగల్ జూన్ 28**


DISTRICT YOUTH AND SPORTS OFFICE,WARANGAL

SELECTED LIST (BOYS)


DISTRICT YOUTH AND SPORTS OFFICE,WARANGAL

SELECTED LIST (GIRLS)

రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలల్లో 4 వ తరగతి అడ్మిషన్స్ కొరకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలలో పాల్గొని అర్హతను సాధించి ఈ నెల 24 25 తేదీలలో ఓ సిటీ స్టేడియం నందు జరిగిన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికల లో పాల్గొని మెరిట్ ని సాధించి జూలై నెల 2 మరియు 3 వ తేదీలలో హకీంపేట క్రీడా పాఠశాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైనటువంటి విద్యార్థుల వివరములను వెంట జతపరచడైనది .ఎంపికైన విద్యార్థులకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వరంగల్ వారు ఫోను ద్వారా 2 వ తేదీ ఉదయం 9 గంటల వరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఓ సిటీ స్టేడియం నందు హాజరు కాగలరని సమాచారం అందివ్వడం జరిగింది.కావున పై విషయమును మీ అమూల్యమైన మాధ్యమాల ద్వారా ప్రచురించి మండల స్థాయి జిల్లా స్థాయిలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి సెలక్షన్స్ కి ఎంపికైనటువంటి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహంతో పాటు సమాచారాన్ని కూడా అందించే విధంగా ప్రచురించగలరని మనవవి.

# ప్రభుత్వ వైద్యశాల, వైద్య కళాశాల, నర్సంపేట ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ




**తొలి సమయం వరంగల్ జూన్ 28**

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా నర్సంపేట మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ డా" మోహనదాస్ ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిఎమ్మి నర్సంపేట లో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కావలసిన పరికరాలు,డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డా" లక్ష్మినారాయణ, డా" శ్రీదేవి,పలు విభాగాల అదిపథులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పీవీ నరసింహారావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జూన్ 28



తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని సబితా ఇంద్రరెడ్డి గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్ర మోదీ

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**



**నాగర్ కర్నూల్,జూన్ 28 :**
భారతదేశ ప్రయోజనాలను, అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోదీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

## శ్రీ అరుణా ఆప్టికల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**జూన్ 28 నుండి సెప్టెంబర్ 28 వరకు నిర్వహణ**

**విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**వికారాబాద్,జూన్ 28 :**




ప్రతి శని,ఆదివారాలలో ఐదవ తరగతి నుండి మొదలుకొని ఇంటర్ చదివే విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,శ్రీ అరుణా ఆప్టికల్స్ నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు.వికారాబాద్ పట్టణంలోని బి.జె.ఆర్ సర్కిల్ సమీపంలోనీ పాత పోలీస్ స్టేషన్ రోడ్డులో గల శ్రీ అరుణా ఆప్టికల్స్ నందు జూన్28 తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు నిష్ణాతులైన వైద్య నిపుణులచే కంప్యూటరైజ్డ్ టెక్నాలజీతో ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.తలనొప్పి,మెడ నొప్పి,కంటిచూపు సమస్య ఉన్న విద్యార్థులకు రోజుకు 15మంది చొప్పున ఉచిత కంటి పరీక్షలు ననిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9849222943, 8121464567 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు..

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకదశలో బండి సంజయ్ కూడా రాంచందర్‌రావు పట్ల సానుకూలత చూపారని అంటున్నాయి.

**రెండేళ్లుగా వాయిదా పడుతూనే..**
బీజేపీ జాతీయ నాయకత్వం 2023 జూలై 4న బండి సంజయ్ స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యత అప్పగించింది. అది తాత్కాలికమేనని, కొన్ని నెలల్లో కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఎక్కువ మంది సీనియర్ నేతలు పోటీపడటం, తర్వాతి పరిణామాల్లో రెండు, మూడు గ్రూపులు ఏర్పడటంతో ఇప్పటివరకు వాయిదా పడుతూ వచ్చింది. ఒకదశలో పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి కూడా ఏర్పడింది. మరోవైపు పార్టీ జాతీయ నాయకత్వం అంతరంగం అంతుచిక్కకపోవడంతో ఆశావహులు కూడా తమ ప్రయత్నాలకు కొంత విరామమిచ్చారు. ఇన్నాళ్లకు మళ్లీ కదలిక వచ్చింది.

**పోటా పోటీ సభలతో చర్చ!**
ఇటీవల వికసిత్ సంకల్ప్ సభ పేరిట సభ నిర్వహించిన ఈటల రాజేందర్.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌తోపాటు రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభకు ఆహ్వానించారు. మరోవైపు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ అర్వింద్ రైతు మహా సమ్మేళనం పేరిట బహిరంగసభ చేపట్టారు. అందులో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొననున్నారు. ఇలా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఉన్న ఇద్దరు ఎంపీలు పోటాపోటీగా సభలు నిర్వహించడం పార్టీలో చర్చకు దారితీసింది.

**ఎన్నిక లాంఛనమే!**
నూతన అధ్యక్షుడిగా ఎవరికి అవకాశం ఇచ్చేదీ జాతీయ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. తర్వాత ఎన్నిక లాంఛనమే కానుంది. సాధారణంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కలిసి ఎన్నుకుంటారు. పార్టీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే పర్యవేక్షణలో ఎన్నిక చేపడతారు. అయితే ఒకే నామినేషన్ దాఖలయ్యే అవకాశం ఉందని, వారే రాష్ట్ర అధ్యక్ష పదవి చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి ఉమ్మడి రాష్ట్రంలోను, తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఓటింగ్ జరగలేదని గుర్తు చేశాయి. రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశిస్తున్న నేతలు పార్టీ జాతీయ నాయకత్వం నుంచి ఫోన్ కాల్ కోసం ఎదురుచూస్తున్నారని, ఎంపికైనట్టు ఎవరికి ఫోన్ వస్తే వారే సోమవారం నామినేషన్ దాఖలు చేస్తారని పేర్కొన్నాయి. ఆదివారం రాత్రిలోగా ఎప్పుడైనా తమకు ఢిల్లీ నుంచి ఫోన్ రావొచ్చన్న ఆశాభావంతో నేతలు ఎదురుచూస్తున్నారని తెలిపాయి.

## రేవంత్‌ది జాబ్‌లెస్ క్యాలెండర్

(మొదటిపేజీ తరువాయి)

నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్ సెంట్రల్ లైబ్రరీ నిరుద్యోగులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులు శనివారం హరీశ్‌ను కలిశారు. తాము చేపట్టనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# జర్నలిస్టుల పరిస్థితిపై కార్యాచరణ చేపట్టాలి

**- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్**

**- పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరం**

**మంచిర్యాల, జూన్ 28 :**
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదనకరంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ వాపోయారు. గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని కూడా ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సీ-4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరుణాకర్ మాట్లాడారు. పత్రిక, మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధింపులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టుల ముద్రవాతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం తగ్గేలా చూస్తామనేని హామీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించను కరుణాకర్ వెల్లడించారు. కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు





పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరీ సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది.నూతన జిల్లా కమిటీ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పార్వతి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ రవి గౌడ్ ను ఎన్నుకోగా కమిటీ సలహాదారులుగా బీరం రవి, మట్టే రవీందర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కనుకుంట్ల వెంకట రాజ్, అల్లంల కుమార స్వామి, మామిడాల రవీందర్, పినుమల్ల గట్టయ్య, కోశాధికారిగా దేగ ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులుగా కంది రాజేష్, కొల్లూరి తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయి కమిటీ త్వరలో నియమించడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్ వివరించారు.

# అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

**ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ,జూన్ 28 :**
జిల్లాలో రైతులను,అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మధ్యపెట్టీ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు,చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళదు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు.అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో



ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మధ్యపెట్టీ డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# పైసలియ్యకపోతే చిన్నసారు ఫైల్ కదలనియ్యాడట.?

- సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ వసూళ్లట
- చిన్నసారుకు అప్పులు అయ్యాయంట అప్పు తీర్చుకునే పనిలో ఉన్నాడట
- చిన్నసారు లీలలపై సినిమా తీయొచ్చట..



**నల్గొండ,జూన్ 28 :**
నల్లగొండ జిల్లాలోని ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు నేరుగా చిన్నాసారే చేస్తున్నారని వినికిడి. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన పార్టీలతో మాట,మంతి కలిపి వారితో మాట్లాడి పెత్తనమంత చిన్న సారే చేస్తున్నారట.పేరుకే పెద్ద సారు..కథ నడిపేది మొత్తం చిన్న సారేనట..ఒక్కో రిజిస్ట్రేషన్ కి మంచి చెడులు అయ్యాకే రిజిస్టర్ చేస్తున్న వైనం ఆ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతుందట దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నరని సమాచారం. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలకు కార్యాలయంలో ఫ్యాన్లు లేక ఉక్కపోతతో కూర్చోలేని పరిస్తితి ఉందట.ఇంత తంతు జరుగుతున్న కానీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదట.ఇక్కడ ఇంకొక విషయం చిన్న సారు మొత్తం నేను చూసుకుంటా అని అంటున్నారట..ఇదంతా ఎందుకు చేస్తున్నారో అనుకుంటున్నారా గతంలో చిన్నసారు పని చేసిన చోట అప్పులు పెరిగాయట అందుకే సొంత నియోజకవర్గానికి బదిలీ చేయించుకొని తను ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారట. ఈచిన్న సారు ఇదే ఆఫీసులో పని చేస్తున్న కింది సిబ్బందిపైన కూడా తనదైన శైలిలో పెత్తనం చేస్తున్నారట.ఇక పెద్దసారు మాత్రం చిన్న సారుని చూసుకొని సమయానికి విధులకు హాజరు కాడంటా ఏదైనా సరే చిన్న సారుకే చెప్పాలని అంటాడట. ఇదంతా చూస్తున్న స్థానికులు ఏదేమైనా కానీ చిన్నసారు లీలలపై సినిమా తీయొచ్చని గుసగుసలాడుతున్నారట.

## అభివృద్ధి... (మొదటిపేజీ తరువాయి)

తమ ప్రభుత్వ ప్రస్తుత ఎజెండా అభివృద్ధేనని, ఎన్నికలప్పుడు తప్ప రాజకీయాలు చేయదలచుకోలేదన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వాళ్లు ఏదో బాగు చేస్తారని నమ్మి ఆ పార్టీ నుంచి సగం మంది ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి మోదీ మొండి చేయి ఇచ్చారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రానికి ఏం తెచ్చారో గుండెమీద చేయి వేసుకొని ఆలోచించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. "విపక్షాల పాలనలోని బెంగళూరు, చెన్నైలకు మెట్రో ప్రాజెక్టులిచ్చారు. ఏపీకి మెట్రో.. గుజరాత్ బుల్లెట్ రైలుకు 2లక్షల కోట్లు ఇచ్చారు. అహ్మదాబాద్‌కు సబర్మతి రివర్ ఫ్రంట్, ఢిల్లీకి యమునా రివర్ ఫ్రంట్, యుపీకిగంగా రివర్ ఫ్రంట్ ఇచ్చారు. తెలంగాణ మూసీ రివర్ ఫ్రంట్ అడిగితే ఇవ్వలేదు. మెట్రో రైల్ ఇవ్వలేదు. రీజనల్ రింగ్ రోడ్డు అటకెక్కింది. ఎందుకీ వివ క్ష?" అని కిషన్‌రెడ్డిని నిలదీశారు. "భేషజాలు లేకుండా నగరాభివృద్ధి కోసం బీజేపీ నేతల వెంట వస్తానని చెప్పా. 35 సార్లు ఢిల్లీకి వచ్చా. మోదీని, అమిత్‌షాను కలిశా. నేను కలవని కేంద్ర మంత్రి లేడు. చేయని విజ్ఞాపన లేదు. రేపు వస్తున్న అమిత్ షాకు ఎయిర్ పోర్టులో స్వాగ తం పలికి మెట్రో, మూసీరివర్ ఫ్రంట్,రీజనల్‌రింగ్‌రోడ్డు అడుగు తాం" అన్నారు. "ఈ 3 ఇస్తే హైదరాబాద్ ప్రపంచం తో పోటీ పడుతుం ది. న్యూయార్క్‌లోని వా ళ్లు హైదరాబాద్‌కొ చ్చి నివసి స్తాం, ఫ్యూచర్ సిటీ లో వ్యాపారం చేసుకుంటామంటా మనేలా హైదరాబాద్ తయారవుతుం ది. హాలీవుడ్, బాలీవుడ్‌ను తీసుకు వస్తాం. మీ వంతు సహకరించండి. మా వైపు లోపముంటే చెప్పండి, సరిదిద్దుకుంటాం. నివేదికల్లో లోపముందా? మేం కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలా? చెప్పాలి" కేంద్రాన్ని కోరారు.

**కిషన్‌రెడ్డి ఇంటికి వెళ్లి కలిశా...**
హైదరాబాద్ 20 ఏళ్ల కిందట మెట్రోకి, 25 ఏళ్ల కింద ఔటర్ రింగ్ రోడ్డుకు, అంతర్జాతీయ విమానాశ్రయానికి పునాదులు వేసుకొని, వందేళ్ల క్రితమే మూసీ రివర్ ఫ్రంట్ కట్టుకుందని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. మెట్రో విషయంలో ఢిల్లీ తరువాత రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ ఇప్పుడు తొమ్మిదో స్థానానికి పడిపోయిందని, చిన్న చిన్న నగరాలు మెట్రో కట్టుకొని హైదరాబాద్‌ను దాటిపోతుంటే కనబడటం లేదా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో కిషన్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సహకరిస్తే నాలుగేళ్లు హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందామని విజ్ఞప్తి చేశానన్నారు. ఎవరివి రాజకీయాలు? ఎవరివి కుట్రలు? అని ప్రశ్నించారు. కోర్ అర్బన్, సెమీ అర్బన్ రీజియన్లు, రూరల్ తెలంగాణలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి కోసం డిసెంబరు 9 లోపు విజన్ డాక్యుమెంట్ విడుదలతో, 100 ఏళ్లకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దేశ రాజధాని ప్రజలు నివసించలేని పరిస్థితి వచ్చిందంటే ఢిల్లీలో సరైన ప్రణాళికలు లేక పోవడమే కారణమన్నారు. "వర్షాలు వస్తే చెన్నై అతలాకుతలం, ట్రాఫిక్ ఇబ్బందులతో ఎయిర్ పో ర్టుకు వెళ్లాలంటే బెంగళూరులో 6 గంటల ముందు బ యల్దేరాలి. ఇతర నగరాల నుంచిగుణపాఠాలు నేర్చుకోవాలి. న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌లతో పోటీ పడాలి" అన్నారు. కేంద్రంతో మాట్లాడి ఏడాదిలో 3,000 ఎలక్ట్రిక్ బస్సులను నగరానికి అందిస్తామన్నారు.


## ఇద్దరు పిల్లలతో కోర్టు

(మొదటిపేజీ తరువాయి)

కొన్నాళ్లకు.. భార్యను పంపడం లేదంటూ నవీన్ లక్ష్మాపూర్‌కు వెళ్లి.. అత్తగారి ఇంటిపై సుత్తి బాంబులు వేశాడు. ఈ ఘటనతో అతడిపై రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రెండు నెలలు జైల్లో ఉన్నాడు. ఈ కేసు విషయంలో శనివారం కోర్టు విచారణకు దంపతులు హాజరయ్యారు. అక్కడ ఇద్దరి నడుమ మళ్లీ గొడవ తలెత్తింది. కొద్దిసేపటికి రమ్య, నవీన్ పిల్లలను వెంటబెట్టుకొని కోర్టు భవనంపైకి వెళ్లి అక్కడ నుంచి కిందకు దూకారు. ఈ ఘటనలో తీవ్రగాయాలతో రమ్య మృతిచెందింది. భర్త నవీన్‌గౌడ్ కాళ్లు, నడుముకు తీవ్ర గాయాల య్యాయి. పిల్లలిద్దరి చేతులకు దెబ్బలు తగిలాయి. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఘటన స్థలానికి చేరుకొని రమ్య మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో చిన్నారులను నిలోఫర్‌కు, నవీన్‌ను గాంధీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదైంది.

## నేడు రాష్ట్రానికి...

(మొదటిపేజీ తరువాయి)



కంఠేశ్వర్ బైపాసకు చేరుకొని డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత నగరంలోని పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచి సాయంత్రం 4.50 గంటలకు బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకుంటారు. హెలికాప్టర్ ద్వారా 5 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేటకు బయలుదేరి వెళతారు. అమిత్‌షా జిల్లాకు వస్తుండటంతో అధికారులు, పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సభకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల, రఘునందన్, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.

**దశాబ్దాల కల నెరవేరుతున్న వేళ..**
పసుపు బోర్డు కోసం మూడు దశాబ్దాలుగా జిల్లా రైతులు పోరాటాలు చేశారు. హైదరాబాద్, ఢిల్లీలోనూ ఆందోళనలు నిర్వహించారు. ఎన్నికల్లో సైతం పోటీకి దిగారు. 2019 ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానన్న హామీతో ఎంపీ అర్వింద్ పోటీ చేశారు. ఎన్నికల్లో గెలవగానే పసుపు బోర్డు కోసం ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో గత పార్లమెంటు ఎన్నికలకు ముందే ప్రధాని మోదీ పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రకటన చేశారు. పసుపు బోర్డు కోసం మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ.. ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్‌లో ఏర్పాటు చేశారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101